
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త





విద్యార్థుల విజయమే నాకు ముఖ్యం
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 2
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

# కోట్లు కొల్లగొట్టి..



## కుల్కచర్లలో ఇటుక బట్టి మాఫియా

**వాల్టా చట్టానికి తూట్లు - లక్షకు పైగా క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకం- ప్రభుత్వానికి ఏటా రూ.3 కోట్ల ఎగనామం - అనుమతులు లేకుండానే బట్టీల వ్యాపారం - వ్యవసాయ భూముల్లో మాఫియా దందా - రైతుల ఉచిత విద్యుత్‌కూ ఎసరు - వలస కార్మికులతోనూ వెట్టిచాకిరి - వేతనాల అమలులో నిబంధనలకు తూట్లు**

**కుల్కచర్ల, జనవరి 1, ప్రభాతవార్త :** కుల్కచర్ల మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టి వ్యాపారులు దందా నిర్వహిస్తున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొసున్న ఇటుక బట్టిలు కార్మికుల బతుకులను చిద్రం చేస్తుండడంతో పాటు జీరో బిజినెస్‌తో ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పొడుస్తున్నాయి. అడ్డుకోవాల్సి న అధికారులు అక్రమార్కులకే అండగా నిలుస్తున్నరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలో దాదాపు 15 బటలకు పైగా నడుస్తున్నాయి.

వ్యవసాయ భూములను వ్యవసాయేతర పనులకు వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారులు పన్నుల చెల్లింపును పట్టించుకోవడం లేదు. కాలుష్య నియంత్రణ, భూగర్భ జల వనరులు, పంచాయతీలు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కొందరు ఎలాంటి అనుమనుతులు లేకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చెరువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నారు. ప్రభుత్వానికి ఎలాంటి రాయాల్టీ చెల్లించడం లేదు. నిబంధనల ప్రకారం ఒక క్యూబిక్ మీటర్ మట్టిని తవ్వితే రాయాల్టీ కింద రూ. 42 చెల్లించాల్సి ఉంటుంది. లక్ష ఇటుకలు తయారు చేస్తే రూ. 16వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఒకొక్క బట్టీలో 20 రోజులకు దాదాపు 10 లక్షల ఇటుకలు తయారు చేస్తున్నరు. దీని ప్రకారం 10 లక్షల ఇటుకలకు లక్షా 60 వేల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. నలుగురు కార్మికులు రోజుకు 2 వేల ఇటుకలు తయారు చేస్తారు. మండలంలో ఉన్న అన్ని బట్టీలలో దాదాపు 100 మంది పనిచేస్తున్నారు. అంటే రోజుకు మండలంలో 2 లక్షల ఇటుకలు తయారవుతున్నాయి. ఈ ప్రకారం వరకూ ప్రభుత్వానికి ఏటా దాదాపు 3 కోట్ల రూపాయలు వరకూ చెల్లించాల్సి ఉండగా..దర్జాగా ఎగనామం పెట్టేస్తున్నారు. మండలంలో నిర్వహిస్తున్న బట్టీల కోసం ప్రతీయేడాది సుమారు లక్షకు పైగా క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వుతున్నారన్న అంచనాలున్నాయి.

**వేతన చట్టం అమలులో నిర్లక్ష్యం**

ఒరిస్సా, మహారాష్ట్ర నుంచి కార్మికులకు ముందుగా కొంత నగదు ఎరవేసి తక్కువ వేతనానికి మాట్లాడుకుంటారు. అల్లాపూర్, రాంరెడ్డిపల్లి, పటేల్‌చెరువు తాండ, గండిచెరువు, ఘణపూర్, అంతారం, పుట్టాపహడ్ ప్రాంతాలకు తీసుకొచ్చి వారికి పని కల్పిస్తారు. ప్రభత్వ నిబంధనల ప్రకారం పనిచేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీయాలి. కార్మికులు ఎక్కడైతే పనిచేస్తారో అక్కడ రేకులతో షెడ్డు నిర్మాణం, స్నానం చేయడానికి బాత్రూమ్ తాత్కలికంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కార్మికుల పిల్లలు చదువుకు దూరం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వారానికి ఒకసారి ఖర్చుల కోసం సామానులకు కొంత డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. నెల తరువాత వారు పనిచేసిన వేతనానికి చెందిన డబ్బులు చేతికి లేదంటే వారు తీసిన బ్యాంకు ఖాతాలోకి తప్పనిసరిగా జమచేయాలి. అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తులు బట్టీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయడంలోనూ నిరక్ష్యం వహిస్తున్నారు. ఒక్కసారి ఇక్కడ పనికి కుదిరే కూలీలు.. తిరిగి బయటపడటం కష్టమని చెబుతున్నారు. ఒకవేళ అలాంటి సాహసమే చేస్తే.. యజమానులు వారిని తీవ్రంగా వేధిస్తారని అంటున్నారు. చాలీ చాలని వేతనాలిచ్చి.. కనీస కార్మిక చట్టాలు కూడా వర్తింప చేయకుండా వారితో పనిచేయించుకుంటున్నారు. కేవలం తిండి పెడితే చాలు ఇక్కడే పడి ఉంటారు అన్న రీతిలో వారి చేత వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు.

**ఉచిత విద్యుత్తు దుర్వినియోగం**

అన్నదాతలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత విద్యుత్తును కూడా బట్టీ వ్యాపారులు దుర్వినియోగం చేస్తున్నారు. వ్యాపార సంబంధిత పరిశ్రమ అయిన ఇటుక బట్టీల తయారీ అవసరాలకు ప్రత్యేకంగా బోరు వేసుకుని విద్యుత్ కనెక్షన్ పొందాలి. మూడు నెలలకు రూ. 11 వేల చొప్పున విద్యుత్‌శాఖకు చెలించాల్సి ఉండగా..

మిగతా 2లో

## చర్చి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**శామీర్‌పేట, జనవరి 1, ప్రభాతవార్త :** మూడుచింతలపల్లి గ్రామంలో చర్చి నిర్మాణం అసంపూర్తిలో ఉన్నందున నిర్మాణ పనులు పూర్తి చేయటానికి మూడు చింతలపల్లి మాజీ సర్పంచు జాము రవి లక్ష రూపాయలు (విరాళంగ) చెక్కును అందజేశారు. గురువారం మూడుచింతలపల్లి మున్సిపల్‌లోని చర్చి నిర్మాణ పనులను పరిశీలించి అసంపూర్తిలో ఉండటంతో ఆ నిర్మాణ పనుల పూర్తి కోసం లక్ష రూపాయల చెక్కును ఫాస్టర్‌కు అందజేశారు. చర్చి నిర్వాహకులు ఇమ్మాన్యుల్ అభ్యర్థన మేరకు మాజీ సర్పంచు జామ్ రవి విరాళంగ ఆర్థిక సహాయంగ అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన బాలరాజేందర్‌రెడ్డి భవనానికి కావాల్సి న ఇటుకను పూర్తిగ అందజేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్, మాజీ ఉపసర్పంచి మురళిగౌడ్, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మూడుచింతలపల్లిలో చర్చి నిర్మాణం కోసం లక్ష రూపాయల చెక్కును విరాళంగ అందజేసిన మాజీ సర్పంచ్ జాము రవి

# కొత్త ఆశలు

**జిల్లాలో న్యూ ఇయర్ సందడి**
**ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్ల వద్ద కోలాహలం**
**క్యూ కట్టిన శాఖాధికారులు**
**రానున్న ఎన్నికల వేళ అభిమాన నేతలపై లోకల్ లీడర్స్ స్పెషల్ ఫోకస్**
**ప్రత్యేక పూలదండలతో హంగామా**
**ఆలయాలకు పోటెత్తిన భక్తులు**

**రంగారెడ్డి, జనవరి 1, ప్రభాతవార్త :** ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఉమ్మడి జిల్లాలో అంబరాన్నంటాయి. ముఖ్యంగా ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద సందడి వాతావరణం కనింపించింది. ఉదయం నుంచే అభిమానాలు, ప్రభుత్వ అధికారులు క్యూ కట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా పంచాయతీలకు కొత్త పాలకవర్గాలు ఏర్పడటంతో ఎక్కడిక్కడ వారందరికీ ఆయా గ్రామాల్లో స్థానికులు, ప్రభుత్వ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు విజేతలైన సర్పంచులు తమ అనుచరులతో తమ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కొత్త సంవత్సరం వేళ తమ గ్రామాలు కొత్తదనంతో ప్రగతి బాట పట్టేలా సహకరించాలని ఎమ్మెల్యేలకు సర్పంచ్‌లు విజ్ఞప్తిచేశారు, ముఖ్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ ఎన్నికలలో కీలక పాత్ర వహించనున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో వారి అనుగ్రహం కోసం కొత్త సంవత్సర వేడుకలను చాటుకునేందుకు తాపత్రయపడ్డారు. మరోవైపు జిల్లాలోని ప్రముఖ దేవాలయాలన్నీ కిటకిటలాడాయి. వేకువ జామునుంచే భక్తులు పెద్ద ఎత్తున క్యూ కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మరోవైపు త్వరలో మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు జరగనుండటంతో అన్ని పార్టీలలోనూ పోటీకి సమరోత్సాహం కనిపిస్తోంది. పురస్కరించుకుని ఆశావహులంతా ప్రముఖుల ఇళ్లకు క్యూ కట్టడం కనింపిది. పెద్ద ఎత్తున పూల దండలు, బొకేలు, స్వీటు బాక్సులతో తమ అభిమానాన్ని



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి



చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి ఆలయంలో భక్తుల సందడి

**సిఎంకు శుభాకాంక్షల వెల్లువ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఉదయం నగరంలోని సచివాలయంకు వెళ్లి సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగ కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హనుమంతరెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్, పార్టీ సీనియర్ నాయకులు భూపతిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మిగతా 2లో

# ఇక గొడవలు వద్దు

**కలిసికట్టుగా పనిచేయండి - అనైక్యతే కాంగ్రెస్ ఓట్లను చీల్చింది**
**సర్పంచ్‌ల సన్మాన సభలో కాంగ్రెస్ ప్రముఖుల పిలుపు**

**షాద్‌నగర్, జనవరి 1, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో షాద్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి స్వయంకృతాపరాధం వలనే కాంగ్రెస్ ఓటమి పాలయిందని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తంచేశారు. చెప్పినా వినకుండా ఇద్దరు ముగ్గురు చొప్పున పోటీ చేయడం వలన కాంగ్రెస్ ఓట్లు చీలిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నా పార్టీ నేతల మధ్య ఉన్న అనైక్యత కారణంగా పంచాయతీలలో ఆధిపత్యం సాధించలేకపోయామని పేర్కొన్నారు. పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్ లో ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ సహకారంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సన్మాన సభను భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో గ్రామాల అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా గ్రామ అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో మాత్రం అలాంటి పరిస్థితి ఉండదని, చిత్తశుద్ధితో గ్రామాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలు పూర్తయ్యాయి.. ఇక ఎవరితోనూ గొడవలు వద్దు.. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేలా, అందరు సర్పంచులు కలిసికట్టుగా తమ పల్లెలను తీర్చిదిద్దేలా కృషి చేద్దామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సర్పంచ్‌గా గెలిచిన వ్యక్తి భవిష్యత్తులో ఎంపీటీసీ నుంచి మంత్ర పదవి దాకా ఏ పదవి నైనా సమర్థవంతంగా నిర్వహించగలుగుతాడని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోనే ఉండి గ్రామ ప్రజల సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యేలతో సహా మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, సర్పంచులు ఎవరికీ సరియైన గౌరవం దక్కలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సమ ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. దౌర్జన్యానికి దిగిన కుటుంబ పాలనను ఎదిరించి ధైర్యంగా నిలబడి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రెండు సంవత్సరాలుగా ఎన్నికలు లేక గ్రామీణ ప్రాంతాలు పూర్తిగా వెనుకబడ్డాయని అన్నారు. గత ప్రభుత్వం నిధులు అందజేయకపోవడం వల్ల పంచాయతీలు ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన నడుపుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని ఈ సందర్భంగా అన్నారు. గెలిచిన సర్పంచులకు నిరంతరం అండగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని 105 మంది సర్పంచులకు, 80 మంది ఉపసర్పంచులకు, 175 మంది వార్డు సభ్యులకు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా క్యాలెండర్, ఇతర బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అయ్యవారిపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డికి సన్మానానిస్తున్న సమయంలో ప్రత్యేకతగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచుల గురించి అభినందించారు. ఆ గ్రామాలకు ప్రభుత్వ తరఫున పూర్తి సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి సహకరించిన కేకే కృష్ణను ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా అభినందించారు.




సర్పంచ్‌ల అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్

**వాళ్లు గెలవలేదు.. మనమే ఓడిపోయాం : మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి**

నియోజకవర్గంలో చాలా చోట్ల బీఆర్ఎస్ గెలవలేదని, కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చాలా గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు చెప్పిన వినకుండా ఇద్దరు ముగ్గురు చొప్పున పోటీ చేయడం ద్వారానే ఓట్లు చీలిపోయి అవతలి పార్టీ గెలిచేందుకు అవకాశం ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. లేకుంటే నూటికి నూరు శాతం ఫలితాలు నియోజకవర్గం నుంచి సాధించే వాళ్ళమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ చూసినా అధికార పార్టీ గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ఇస్తున్న సన్న బియ్యం గురించి ప్రతి చోటా చర్చ నడుస్తుందని అన్నారు. అదేవిధంగా గతంలో కన్నా సర్వాంగ సుందరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. నిధులు పెద్ద ఎత్తున వచ్చి గ్రామాలన్నీ అభివృద్ధి దిశగా ముందుకు నడవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆరుగ్యారెంటీల ద్వారా గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యువ నేత కేకే కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్. మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, రఘునాయక్, కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, జగదీష్ అప్ప,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, గూడ విరేశ్, జంగా నర్సింహులు, హరినాథ్ రెడ్డి, చలి వెంద్రంపల్లి రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల్లో ఉన్న వాళ్లకే టికెట్లు

**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డిసిసి చీఫ్ వజ్రేశ్ యాదవ్ స్పష్టీకరణ**



నారాయణపూర్ గ్రామ సమీపంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట, జనవరి 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి పార్టీ నాయకులు తీసుకవెళ్లాలని మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ సూచించారు. రానున్న మూడు చింతలపల్లి మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధం కావాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీకి పనిచేస్తున్న వారికే టికెట్లు ఇవ్వటం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని నారాయణపూర్ సమీపంలోని ఫామ్‌హౌజ్‌లో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల, కార్యకర్తల సమావేశం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ అధ్యక్షతన పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని, 24వార్డుల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా పార్టీ నాయకులు కష్టపడాలన్నారు. మున్సిపల్‌లోని వార్డులకు కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేసుకుని పార్టీని బలోపేతం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులకు గుర్తింపు ఉంటుందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ నాయకులకు ఆయన సూచించారు. గ్రామాల్లో బోగస్ ఓట్లు ఉంటే వాటిని గుర్తించి తొలగించటానికి అభ్యంతరాలు ఇవ్వాలని, అసలైన అర్హులైన ఓటర్లను ఓటరు జాబితాలో ఉండేలా పార్టీ నాయకులు చూడాలన్నారు. ఓటరు జాబితాపై పూర్తి స్థాయిలో పార్టీ నాయకులు అవగాహన కల్గి ఉండాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపించేలా పార్టీ నాయకులు సమాయత్తం కావాలన్నారు. కార్యకర్తల అభిప్రాయాల మేరకే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్లు అందుతాయని వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా, కాంగ్రెస్ పార్టీ అండగ ఉంటుందని ప్రజలకు వివరించాలని, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని వజ్రేశ్‌యాదవ్ సూచించారు. మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల

మిగతా 2లో

# ఐక్యతకు ప్రతీక.. దర్గాలో ఫతేహ

**ఉర్సు ఉత్సవాలకు ముందు ముజావర్ల సంప్రదాయ కార్యక్రమం**
**బాబాకు దట్టీల చెల్లింపు ద్వారా ప్రత్యేక మొక్కులు**
**పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**
**చాదర్ సమర్పించిన నేతలు**

**షాద్‌నగర్, జనవరి 1, ప్రభాతవార్త :** మతాల ఐక్యతకు ప్రతీకగా.. అన్ని మతాల సంప్రదాయాలను ఒకే చోట ఆవిష్కరించే వేదికగా నిలిచిన కొత్తూరు మండలం జహంగీర్ పేరు దర్గాలో ముజావర్లు ఉర్సు ఉత్సవాలకు ముందు నిర్వహించే ఫతేహ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర తొలి దినం, మరో వైపు ఉర్సు ఉత్సవాల ప్రారంభ సమయం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కేపీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాధిక్, ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజా సేన అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి, ఎమ్మెస్ సత్యనారాయణ, మిట్టు నాయక్, ఎన్ని మూల నర్వ సర్పంచ్ గోపాల్, తస్లీమ్ భాయ్, రషీద్ బాయ్, ఖాలెద్ బాయ్, షాహిర్ బాయ్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బాబాకు దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఐక్యతకు ఆనవాలం..జాంగిర్ పీర్ దర్గా ఐక్యతకు ఆనవాలమని కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఎక్కడ కనిపించని మతాల ఐక్యత జాంగిర్ పీర్ దర్గా కనిపిస్తుందని ఆయన వెల్లడించారు. ఉత్సవాలకు ముందు ముజావర్లు ఈ కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా ప్రపంచ శాంతిని కోరుతూ నిత్యం ప్రార్థిస్తుంటారని అన్నారు. పురుష ఉత్సవాలకు ముందు ఆనవాయితీగా ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు. ఉర్సు ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.



మొక్కులు చెల్లించుకునేందుకు దర్గాలోకి నైవేద్యంతో వెళుతున్న భక్తులు

**జహంగీర్ పీర్ దర్గా ఒక పవిత్ర పుణ్యస్థలం**
**సినీ నటుడు అలీ**

**కొత్తూరు జనవరి 1, ప్రభాతవార్త:** మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సందర్శించే పుణ్యస్థలం జహంగీర్ పీర్ దర్గా అని సినీ నటుడు అలీ పేర్కొన్నారు. ఫతేహ ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం ఆయన దర్గాను సందర్శించారు. కుటుంబ సమేతంగా హాజరైన ఆయన దట్టీలు బాబాలకు సమర్పించి ముస్లిం పండితుల ఆశీస్సులను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పలుమార్లు దర్గాను సందర్శించానని, ఇక్కడికి వస్తే ఎంతో ప్రశాంతంగా ఉంటుందని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఆయన అన్నారు. జనవరి 15వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆలయ నిర్వాహకులు ఇక్కడ కార్యక్రమాలు అన్నింటిని ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు.



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న సినీ నటుడు అలీ

**గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో**

# విద్యార్థి ఆత్మహత్య

**యాజమాన్య వేధింపులే కారణమని విద్యార్థి సంఘాల ఆందోళన**

**ఇబ్రహీంపట్నం, జనవరి 1, ప్రభతవార్త :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న రామ్ చరణ్ (19) హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు కరీంనగర్ జిల్లా వాసిగా పోలీసులు గుర్తించారు. కళాశాల యాజమాన్యం నుంచి కొనసాగుతున్న వేధింపుల వల్లే రామ్ చరణ్ మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి స్నేహితులు ఆరోపిస్తున్నారు. ఫీజుల అంశం, హాస్టల్ సంబంధిత సమస్యలు, యాజమాన్య ఒత్తిళ్ల కారణంగా అతడు తీవ్ర ఆవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనకు బాధ్యులైన గురునానక్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వివిధ విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ఆందోళన చేపట్టాయి. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, విద్యార్థి మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

**చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు : ఏసిపి రాజు**

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గురునానక్ యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్య ఘటనపై తోటి విద్యార్థులు అగ్రహానికి లోనై కళాశాల ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ఈ ఘటనపై స్థానిక ఏసిపి రాజు స్పందిస్తూ.. ఈ ఘటనను ఆసరాగా చేసుకుని కళాశాల ఆస్తిని ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వీడియో ఫుటేజ్ ఆధారంగా బాధ్యులందరిపై కేసులు నమోదు చేస్తామని, ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని ఆయన సూచించారు. విద్యార్థి ఆత్మహత్య ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

**విద్యార్థి సంఘాల బంద్‌కు పిలుపు..**

గురునానక్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య ఘటనపై విద్యార్థి సంఘాలు నేడు కళాశాల బందుకు పిలుపునిచ్చాయి.విద్యార్థికి యూనివర్సిటీ యాజమాన్యం తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశాయి. విద్యార్థికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపమని కళాశాల యజమాన్యాన్ని హెచ్చరించాయి.



త్రెస్సా డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## త్రెస్సా డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, జనవరి 01, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోపి వివిధ శాఖల జిల్లా అధికారులు, సూపరింటెండెంట్‌లు, తహసీల్దార్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రేస్సా తెలంగాణా రెవె న్యూ ఉద్యోగుల సంఘం తరపున కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రెసా డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. గురువారం కలెక్టర్ చాంబర్ నందు ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం అయిన సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిదులకు ,జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి పథంలో నిలిపేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తోడ్పాటు అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు, ప్రజల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, డీఆర్ఓ మాంగీ లాల్, ఆర్డీఓ వాసుచంద్ర, వివిధ శాఖ ల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రత వారోత్సవాల ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

## రోడ్డు భద్రత వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

**వికారాబాద్, జనవరి 01, ప్రభాతవార్త :** జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల ు జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించనున్నారు. ఇట్టి కార్యక్రమానికి సంబంధించి గురువారం రోడ్డు భద్రత మహోత్సవాల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆవిష్కరించారు. రవాణా శాఖ ప్రచార రథాన్ని, భద్రతకు సంబంధించిన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆర్టిఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ జిల్లా రవాణాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవించిన వెంకట్ రాంరెడ్డి**



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన వెంకటరామిరెడ్డి

**షాద్‌నగర్, జనవరి 1, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంది వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరినారు. అందుకు గాను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో ఉద్యమకారుల సమ స్యలను పరిష్కరించడానికి త్వరలో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ తెలియజేశారు.

## సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కకు ముత్యాలుయాదవ్ శుభాకాంక్షలు



సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కతో ఘట్‌కేసర్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ గురువారం సీఎం అనుముల రేవంత్‌రెడ్డిని కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా ముత్యాలుయాదవ్ రాష్ట్ర సచివాలయంలోని సీఎం చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమశాఖల మంత్రి దన్సారి అనసూయ (సీతక్క), ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసిన ముత్యాలుయాదవ్ ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిల కలిసి సీఎం, మంత్రులను కలిశారు.



ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన ఘట్‌కేసర్ బిఆర్‌ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఘట్‌కేసర్ నాయకుల శుభాకాంక్షలు

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డిని గురువారం ఘట్‌కేసర్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కలిశారు. మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, మాజీ సర్పంచ్ వరిగంటి వెంకటేశగౌడ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, మండల, మున్సిపల్ పార్టీ ప్రధాన కార్యదర్శులు పన్నాల కొండల్‌రెడ్డి, నల్లవెల్లి శేఖర్, సహకారం సంఘం మాజీ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, నాయకులు బద్దం జగన్మోహన్‌రెడ్డి, సామల సందీప్‌రెడ్డి, పడిగెం వెంకటేశ్వరరావు, అబ్దుల్‌అజీజ్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, నర్రి కాశయ్య, బొంత సుధాకర్, కందకట్ల సుదర్శన్‌రెడ్డి, ఎండి.సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిపి కార్యాలయం చేవెళ్లలోనే ఏర్పాటు చేయాలి

**చేవెళ్ల జనవరి 1, ప్రభాతవార్త :** అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గ కేంద్రంగా ఉన్న చేవెళ్ల పట్టణంలోనే డీసీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి డిమాండ్ చేశారు. మొయినాబాద్‌లో డీసీపీ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు వస్తున్న ప్రతిపాదన ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. చేవెళ్ల డివిజన్‌కు సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికే చేవెళ్లలోనే కేంద్రీకృతమై ఉన్నాయని, అదే తరహాలో డీసీపీ కార్యాలయాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయడం సమంజసమని తెలిపారు. చుట్టుపక్కల మండలాలకు చేవెళ్లే ప్రధాన కేంద్ర బిందువుగా ఉండటంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, ప్రజలు న్యాయసేవలు, పోలీసు సేవలు సులభంగా పొందేందుకు ఇది అనుకూలమని అన్నారు. డీసీపీ కార్యాలయం చేవెళ్లలో ఏర్పాటు చేస్తే పరిపాలనా సమర్థత పెరగడమే కాకుండా ప్రజలకు సమయం, ఖర్చు కూడా ఆదా అవుతుందని స్పష్టం చేశారు. గురువారం చేవెళ్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ అంశంపై అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు తక్షణమే చొరవ తీసుకోవాలని కోరారు. డివిజన్‌కు సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మరింత సౌలభ్యం కలుగుతుందని, అందువల్ల డీసీపీ కార్యాలయ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్ కృష్ణ గౌడ్ అశోక్ శ్రీకాంత్ రెడ్డి బండారి చంద్ర శేఖర్ రెడ్డి పాగ వెంకటేష్ గణేష్ కేశపల్లి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భాజపా నాయకులు

# నూతన సంవత్సర వేడుకలలో పోలీసు సిబ్బంది

- -పోలీసులతో కలిసి కేక్ కట్ చేసిన సుధీర్ బాబు
- - భద్రతే లక్ష్యంగా పనిచేయాలని పోలీసులకు సూచన
- -నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న డిసిపిలు నారాయణరెడ్డి, రాజేష్

**కొత్తూరు, జనవరి 01, ప్రభాతవార్త;**
కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నాట్కో జంక్షన్ వద్ద బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఫ్యూచర్ సిటీ కమిషనర్ జి. సుధీర్ బాబు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు పోలీసు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి, శంషాబాద్ డీసీపీ రాజేష్ పాల్గొని సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపారు. పోలీసు శాఖ సమిష్టి కృషితోనే శాంతి భద్రతలు సాధ్యమవుతాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కొత్తూరు ఇన్‌స్పెక్టర్ నర్సయ్య స్టేషన్ సిబ్బందితో కలిసి కమిషనర్ సుధీర్ బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు అధికారులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు పోలీసు సిబ్బందిలో నూతన ఉత్సాహం నింపాయి . ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం..రంగనాయకస్వామి తెప్పోత్సవం



పుష్కరిణిలో రంగనాయకస్వామి తెప్పోత్సవం నిర్వహిస్తున్న ధర్మకర్తలు

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లో గురువారం రాత్రి శ్రీగోదాసమేత రంగనాయకస్వామి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 17వ రోజు పాశురం వివరించి అండాల్, రంగనాయకస్వామిలకు ఆలయ ధర్మకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం నుంచి ఉత్సవ మూర్తులను కొనేరు వరకు ఊరేగింపు నిర్వహించారు. పుష్కరిణిని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద, జైశ్రీమన్నారాయణ నామస్మరణ మధ్య ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో అండాలమ్మ అమ్మవారిని కొలుస్తూ ముందుకు సాగారు. వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య పుష్కరిణిలో గోదాదేవి అమ్మవారు, రంగనాయకస్వామిలకు తెప్పోత్సవం నిర్వహించారు. కొనేరు నీటిలో పడవల మీద ఏర్పాటు చేసిన వేదికపై ఆలయ ధర్మకర్తలు దీపాలు, పుష్పాలతో తెప్పోత్సవం వేడుకను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తెప్పోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. తిరుమల, శ్రీశైలం, విజయవాడ క్షేత్రాల్లో పుష్కరిణి, కృష్ణానదిలో నిర్వహించే స్వామి, అమ్మవారి తెప్పోత్సవ ఉత్సవాన్ని ధర్మకర్తలు ఇక్కడ నిర్వహించడం పట్ల స్థానికులు ఎంతో భక్తానందం వ్యక్తం చేశారు.

# మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం వజ్రోత్సవాలను నిర్వహించాలి

**సైఫాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం వజ్రోత్సవ వేడుకలను నిర్వహించాలని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు డి. రాఘవేందర్, డి.రాధాకృష్ణ, ఎనుగుల మాణిక్‌ప్రభు, ఆకుల పాండురంగారావు తదితరులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థి వసతి గృహం రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు తక్షణమే జరగాల్సిన అవసరం ఉందన్నారు. దేవదాయ ధర్మదాయ శాఖ ద్వారా చేపట్టే మున్నూరు కాపుల సంక్షేమం, అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, సీనియర్ సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసి వసతి గృహం చేపట్టే కార్యక్రమాలు సజావుగా నడిచేలా చూడాలని వారు కోరారు. మున్నూరు కాపుల వైద్యుల సమావేశం నిర్వహించి, తరుచు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటి వరకు దేవదాయ ధర్మదాయ శాఖ మున్నూరుకాపుల కోసం చేపట్టిన అన్ని కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించినందుకు వారు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

# స్వామివివేకానంద జయంతి ఉత్సవాల పోస్టర్ విడుదల

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లలో స్వామి వివేకానంద 164వ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇడబ్ల్యుఎస్‌కాలనీ చౌరస్తాలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, నిర్వహకుల చేతుల మీదుగా పోస్టర్‌ను విడుదల చేశారు. జనవరి 5 నుంచి 12 వరకు జరిగే స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, బిజెపి జిల్లా కార్యదర్శి విప్పర్ల హనుమాన్, మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, సోమసాని రమేశ్, నాయకులు బచ్చు నగేశ్‌కుమార్‌గుప్తా, తల్లం కోటేశ్వరరావు, కెఎల్‌జి.ప్రసాద్‌జీ, మంగు రాధిక శ్రీనివాస్, చుక్కల రవిశంకర్, తోట వీరేశ్, ఒంప్రకాష్, సాయికృష్ణ, లక్ష్మణ్‌జీ, సార మురళీగౌడ్, అర్జున్, ప్రకాష్, అంకం చందుయాదవ్, పల్లె శివ, ఉదయ్, ప్రశాంత్, సుమిత్, హర్షవర్దన్, పవన్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు



## సిఎం రేవంత్‌రెడ్డికి ప్రభాకర్‌రెడ్డి శుభాకాంక్షలు

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డికి ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం నూతన సంవత్సరం మొదటిరోజు సందర్భంగా ఆయన సీఎంను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లతో పాటు ప్రభాకర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వచ్చారు.

## ప్రజల్లో ఉన్న వాళ్లకే టికెట్లు

(మొదటి పేజీ తరువాయి)

వెంకటేశ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటానికి వార్డు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయనున్నట్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులకు సూచించారు. మున్సిపల్ పార్టీ కమిటీతో పాటు వార్డుల వారీగ కమిటీలు ప్రజల్లోకి వెళతా మన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ, మాజీ వైస్‌ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ పార్టీ నాయకులు బి.జగన్నాధం, జి.భస్వారెడ్డి, వంగ లక్ష్మారెడ్డి, కోల అంజయ్య, గడ్డం రమేశ్, జె.నర్సింలు, యాదగిరి, పలువురు మున్సిపల్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. కోట్లు కొల్లగొట్టి

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ భూముల్లో ఉన్న బోరు మోటర్లను లీజుకు తీసుకొని ఉచిత విద్యుత్తును దుర్వినియోగం చేస్తున్నారు. ఒక్క రూపాయి కూడా కట్టడంలేదని తెలుస్తోంది. కుల్కచర్ల విద్యుత్ శాఖ కార్యాలయనికి అమడ దూరంలోనే ఈ వ్యవహారం నడుస్తున్నా సంబంధిత సిబ్బంది చోద్యం చూస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సామాన్యుడి వద్ద గోళ్ల ఊడగొట్టి విద్యుత్ బిల్లులు వసూలు చేసే అధికారులు ఇటువంటి అక్రమార్కుల విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారని మండిపడుతున్నారు. ఈ విషయాలపై తాహసిల్దార్ మనోహర్ చక్రవర్తిని వివరణ కోరగా..ఒక్క ఇటుక బట్టీకి కూడా అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. విచారణ చేసి ఉన్నతాధిరులకు నివేదిస్తామని తెలిపారు. అనుమతి లేకుండా బట్టీలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే దానం

**జూబ్లీహిల్స్, జనవరి 1, ప్రభాతవార్తః**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ నేతలు మామిడి నర్సింగ్‌రావుతో కలిసి వెళ్లిన ఆయన మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు సీనియర్ నేత రామన్‌గౌడ్ సైతం ఉన్నారు. కాగా వేడుకల నేపథ్యంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు కాటూరి రమేష్ తదితరులు దానం ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు దానంతో కేక్ కట్ చేయించారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని దానం కోరుకున్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**అత్తాపూర్ జనవరి 1,ప్రభాతవార్త :**
ఆరోగ్యకరమైన నోరు ఆరోగ్యకరమైన శరీరానికి పునాదని ప్రొఫెసర్ డా.సోనియా దత్తా పేర్కొన్నారు. ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ...రోజుకు రెండుసార్లు పూర్తి 120 సెకన్ల పాటు పళ్ళు తోమడం,నాలుక పరిశుభ్రత బ్యాక్టీరియా చేరికను తొలగించేందుకు ప్రతిరోజూ నాలుక శుభ్రపర్చుకోవాలని ఆరోగ్యకరమైన దంతమాంసాలను డాబర్ రెడ్ వంటి ఉత్పత్తులు కపాడుతాయని నూతన సంవత్సరాన్ని అత్యంత ఆరోగ్యకరమైన చిరునవ్వుల సంవత్సరంగా మార్చుకోవాలన్నారు.

# విద్యార్థుల విజయమే నాకు ముఖ్యం

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### .. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

**షాద్‌నగర్, జనవరి 1, ప్రభాతవార్త :** ఆకలితో చదువుకునే అవసరం లేకుండా విద్యార్థులకు కడుపునిండా అన్నం పెడతాను.. వారికి అవసరమైన సదుపాయాలన్నింటిని అందిస్తాను.. నాకు కావలసింది వాళ్ళ విజయం.. ఆశించిన ఫలితం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గురువారం ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, మండల ఎమ్మార్వో నాగయ్య, రూరల్ సిఐ శ్రీనివాస్, పలువురు ఎస్సైలు, కాంగ్రెస్ సీనియర్ నేతలు సయ్యద్ సాదిక్, ఎండి ఖాదర్ గోరి అదేవిధంగా మీడియా ప్రతినిధులు, కళాశాల లెక్చరర్లు, స్థానిక నాయకులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి చదువుల కోసం వచ్చే పేద విద్యార్థుల కోసం నాయకులందరితో కలిసి ఈ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. అంతేకాకుండా కళాశాలకు అవసరమైన సదుపాయాలన్నిటిని కల్పిస్తానని, విద్యార్థుల చదువుకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని వెల్లడించారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం త్వరలోనే పూర్తవుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రస్తుతం కళాశాలలో విద్యార్థుల సంఖ్య 500 నుంచి 1000 వరకు చేరుకుందని, ఇది తాము సాధించిన విజయంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు భోజనాలు చేశారు.

ఇలాంటి ప్రయోజనాలు ఆశించకుండా విద్యకు పెద్దపీట వేస్తూ నియోజకవర్గంలో విద్యారంగానికి ఎనలేని సేవలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతైనా అభినందనీయులని స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అభినందించారు. మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేయడాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సొంత డబ్బులు పెట్టుకుని పెద్ద ఎత్తున కళాశాల నిర్మాణం కోసం కృషి చేస్తుండడం ఎవరివల్ల సాధ్యం కాదని అన్నారు. విద్యా రంగానికి ఎనలేని సేవలు చేస్తున్న వీర్లపల్లి శంకర్ లాంటి ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో ఉండడం విశేషమని ఇలాంటి ఎమ్మెల్యే ఎవరు లేరని ఆయన కొనియాడారు. మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని విద్యార్థుల కోసం ప్రారంభించినందుకు అభినందిస్తూ విద్యార్థులు బాగా చదువుకొని కళాశాలకు మంచి మార్కులు తీసుకురావాలని ఆయన కోరారు.

**ఎమ్మెల్యే సహకారం మరపురానిది.. ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహణకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందిస్తున్న సహకారం మరుపు రానిదని కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు గత విద్యా సంవత్సరం మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేయడం వల్ల 40 శాతం నుంచి 76 శాతానికి ఫలితాలు పెరిగాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో నూటికి నూరుశాతం ఫలితాలను సాధిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇదంతా ఎమ్మెల్యే అందించిన సహకారంతోనే సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర రెడ్డి, సీనియర్ లెక్చరర్స్ జ్ఞానేశ్వర్ రావు, ముజాహిద్ హలీ, ఉమా , కరుణ, తపతి శ్రీదేవి, లక్షి ్మ మల్లేష్ గౌడ్, కిషోర్, రాఘవేందర్, భాస్కర్, రాజు, సుమలత, జ్యోతి, స్వాతి, సంధ్య, అదేవిధంగా ఎమ్మార్వో నాగయ్య, రూరల్ శ్రీనివాస్, ఎస్సైలు రవీందర్ నాయక్ విజయ్ కుమార్ అదేవిధంగా స్థానిక నేతలు బాబర్, తిరుపతి రెడ్డి, రఘునాయక్, సయ్యద్ సాదిక్, ఎండి ఖాదర్ గోరి, జంగారెడ్డి, సర్పంచ్ బాబు నాయక్, ఉప సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే

## కొత్త ఆశలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నట్లు, రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు సమగ్ర అభివృద్ధి జరుగుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, చేపడుతున్న అభివృద్ధి పనులు విజయవంతం కావాలని వజ్రేశ్‌యాదవ్ ఆకాంక్షను వ్యక్తం చేశారు.


పూడూరు మండలం ఎన్కెపల్లిలో ఇంటింటికి స్వీట్లు పంచుతున్న సర్పంచ్ దయాకర్ తదితరులు

నూతన సంవత్సరం సందర్భంగా...

## ఎన్కెపల్లిలో ఇంటింటికి స్వీట్లు పంచిన సర్పంచ్ దయాకర్

**పూడూరు, జనవరి 1, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గురువారం గ్రామ సర్పంచ్ టి దయాకర్ ఇంటింటికి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి ఆశీస్సులతో తాను గ్రామసర్పంచ్‌గా విజయం సాధించానని వివరించారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయేందర్, వార్డు సభ్యులు ప్రసాద్‌గౌడ్, నరేష్, నర్సింలు, రమేష్, కైసర్, గ్రామస్తులు రాజు, అనంతయ్య, సత్యయ్య, నందు తదితరులు పాల్గొన్నారు.


పూడూరు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి తదితరులు

## గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకోవాలి

ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి

**పూడూరు, జనవరి 1, ప్రభాతవార్త :** గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి పేర్కొన్నారు. చిల్డ్రన్స్ ఎడ్యూకేషనల్ అకాడమీ హైద్రాబాద్ ఆధ్వర్యంలో బాలచెలిమి పిల్లలవికాస మాసపత్రిక క్రింద ఎంపికైన పూడూరు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు నైతిక విలువలు పొందాలన్నా, సృజనాత్మక ఆలోచనలు రావాలన్నా గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భావనారుష, పల్లవి, జ్యోతిర్మయి, మాలతి, మధవరెడ్డి, శివకుమార్, శ్రీనివాసరావు, వెన్నెల సత్యం ఉమర్‌ఖాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

వార్డు సభ్యులు వెంకటేష్

**కుల్కచర్ల, జనవరి 1, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని 11వ వార్డుసభ్యులు వెంకటేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో వార్డు సభ్యులు వెంకటేష్ పుట్టినరోజు పురస్కరించు కొని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ..విద్యార్థులకు నాణ్య మైన విద్యతోపాటు మంచి భోజనం అందించాలని ఉపాధ్యాయులను కోరారు.

## సర్పంచుల సంఘం మండల అధ్యక్షురాలుగా శ్వేత



శ్వేతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్

**జిల్లేడు చౌదరి గూడెం, జనవరి 01, ప్రభాతవార్త :** జిల్లేడు చౌదరి గూడ సర్పంచుల సంఘం మండల కమిటీని గురువారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మండలకమిటీ అధ్యక్షురాలుగా చౌదరిగూడెం గ్రామ సర్పంచ్ బోడంపాటి శ్వేతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యేశంకర్ శ్వేతకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు, సర్పంచులు చంద్రశేఖర్, రాంచెంద్రయ్య బందయ్యా, సన సలీమ్, నిలయ్య, జంగయ్య, బేక్కం మోనిక. పావని, సునీత, అరుణ, చందునాయక్, కుమార్, నర్సింలు, చంద్రబాబు గౌడ్ పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు ఆచరణీయం..


తాటి గడ్డ తండాలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

**నందిగామ, జనవరి 1, ప్రభాతవాం :** నందిగామ మండలం తాటిగడ్డ తండాలో గురువారం జనహృదయనేతలు, గిరిజనుల గుండెచప్పుళ్ళు, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిలు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కు పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతుని కోరుకున్నారు. సక్రు, ఆనంద్ ,తౌర్య, విజయ్ నాయక్, వెంకటేష్, నరేష్, జటావత్ లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్, రాజేష్, ఈశ్వర్, లచ్చిరాం, వసురామ్, రవి, కుమార్, పరుశురాం, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ వాలీబాల్ జట్టు అసిస్టెంట్ కోచ్‌గా ప్రశాంత్ కుమార్

**మేడ్చల్, జనవరి 1, ప్రభాతవార్త :** తెలంగాణ వాలీబాల్ జట్టు అసిస్టెంట్ కోచ్‌గా మేడ్చల్ సర్కిల్‌లోని పూడూర్ కిష్టాపూర్ పరిధి పూడూర్ గ్రామానికి చెందిన నిమ్మల ప్రశాంత్ కుమార్ ఎంపికయ్యారు. కిష్టాపూర్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ప్రశాంత్ కుమార్‌ను 72వ సీనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే పురుషులు, మహిళల జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా నియమిస్తూ తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి హన్మంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో జరిగే ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఆయన తన సేవలు అందించనున్నాడు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల చైర్మన్ మల్లారెడ్డి, గ్రామస్తులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మేడ్చల్, జనవరి 1, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ చెక్‌పోస్టులోని భారత్ పెట్రోల్ పంపు ఎదురుగా 44వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా నగరం నుండి కామారెడ్డి వైపు వెళుతున్న కారు అతనిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని మార్చురీకి తరలించారు. కాగా మృతుడి అతని వయస్సు 50 నుండి 51 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**జిల్లేడు చౌదరి గూడెం, జనవరి 01, ప్రభాతవార్త :** జిల్లేడు చౌదరిగుడా మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గల దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరంలో తమ కుటుంబ సభ్యులంతా సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఆ పార్టీల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


సాయిబాబా ఆలయంలో కుటుంబ సమేతంగా పూజలు చేస్తున్న కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి కౌన్సిలర్ హేమాదేవేందర్

**కొత్తూరు, జనవరి 01, ప్రభాతవార్త;** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గురువారం కొత్తూరు మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ నూతన సంవత్సరాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి హెచ్.బి.ఎల్. సాయిబాబా ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరం ఆరంభంలోనే సాయిబాబా ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కలిగించిందని కౌన్సిలర్ దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్తూరు ప్రజలు, అలాగే మండల ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు కలగాలని సాయిబాబాను ప్రార్థించినట్లు చెప్పారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధమైన పట్టువస్త్రాలు ధరించిన కుటుంబ సభ్యులు సాయిబాబా దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. సాయిబాబా కృపతో కొత్తూరు ప్రజల సమస్యల పరిష్కారానికి, వార్డు అభివృద్ధికి మరింత అంకితభావంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఆలయ అర్చకుడు సతీష్ శర్మ కౌన్సిలర్ కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ కొత్తూరు మున్సిపాలిటీ ప్రజలకు, మండల ప్రజలందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


వెంకులోని గుట్ట హేమాద్రి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ ఉమాదేవి

నూతన సంవత్సరం సందర్భంగా

## హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**కీసర, జనవరి1, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా రాంపల్లిదాయరలోని వెంకులోనిగుట్ట హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్కారు. ఉదయం నుండే స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.

**స్వామి వారి సేవలో ఎస్ఆర్ఓ:**

నూతన సంవత్సరం సందర్భంగా గురువారం కీసర సబ్ రిజిస్ట్రార్ ఆఫీసర్ ఉమాదేవి వెంకులోనిగుట్ట హేమాద్రి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్‌రెడ్డి స్వామివారి చిత్ర పటాన్ని అందించి స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో రాంపల్లిదాయర మాజీ ఉపసర్పంచ్ గాడి రాము తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప దీక్షతో క్రమశిక్షణ పెరుగుతుంది

**షాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** అయ్యప్ప దీక్షతో వ్యక్తిలో క్రమశిక్షణ పెరుగుతుందని మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్రెడ్డి అన్నారు. గురువారం షాబాద్లో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... 41 రోజుల పాటు అయ్యప్ప దీక్ష చేయడంతో వారిలో భక్తి భావంతో పాటు క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. అయ్యప్పస్వామి దర్శనం చేసుకొని స్వాములందరు క్షేమంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షి ంచారు., ఆయనతో పాటు గురుస్వాములు గిరీషన్ నాయర్, దర్పల్లి రవీందర్ గౌడ్, బాల్ రాజ్, నర్సింహులు, గ్రామ ఉపసర్పంచ్ దండు రాహుల్గుప్తా, వెంకటయ్య, స్వాములు యాదయ్య, కృష్ణ, జగదీష్ గౌడ్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు సంస్కారం నేర్పించాలి

..సర్పంచ్ డివై నర్సిములు

**పెద్దేముల్, జనవరి 1, ప్రభాతవార్త:** చిన్నారులకు చదువుతో పాటు సంస్కారం కూడా నేర్పించాలని పెద్దేముల్ సర్పంచ్ డివై నర్సిములు అన్నారు. గురువారం ఆంగ్లనూతన సంవత్సరం సందర్భంగా పెద్దేముల్ మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రం -1లో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ డివై నర్సిములు మాట్లాడుతూ పిల్లలకు చిన్ననాటి నుంచే విద్యాబుద్ధులతో పాటు వినయం నేర్పించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు బోయిని విజయలక్ష్మి, ఎర్ర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


చిన్నారులకు కేక్ తినిపిస్తున్న సర్పంచ్

# ప్రజా పాలనలో.. ప్రగతికి పెద్దపీట

..పాలకుడిగా కాకుండా సేవకులుగా పనిచేయండి

..బుగ్గోని గూడ సర్పంచ్ సాలయ్య ను సన్మానించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

**నందిగామ, జనవరి 1, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వంలో సర్పంచులుగా గెలిచిన వారు పాలకులుగా కాకుండా సేవకులుగా పనిచేసి గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ స్పష్టం చేశారు. గురువారం కుంట్ల రామ్ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో బుగ్గోనిగూడ సర్పంచ్ బుగ్గసాలయ్య, పాలకవర్గాన్ని ఆయన సన్మానించారు. ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ ,బుగ్గోని గూడ ఉప సర్పంచ్ బుగ్గ బేబీ అనిల్, వార్డ్ సభ్యులు నవనీత నర్సింలు, బుగ్గ భాస్కర్, బుగ్గ రమేష్, బుగ్గ ప్రభాకర్, బుగ్గ మాధవి శివరాజ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గూళ్ళ రామచంద్రి, తదితరులు పాల్గొన్నారు.


సర్పంచులు సన్మానిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు


సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## నిరుపేద కుటుంబాలకు భరోసా సిఎంఆర్ఎఫ్

-- ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, జనవరి 1, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబాల ఆరోగ్య భరోసాగా సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరులోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబందించి లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సుమారు 88మంది లబ్దిదారులకు రూ.39లక్షల 56వేల విలువైన ఎల్ఓసీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆరోగ్య భరోసాగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన నిరుపేదలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.


సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

## సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం


..ఎఎంసి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, జనవరి 1, ప్రభాతవార్త:** సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిందని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన ద్యావరి వీరారెడ్డికి రూ.29500ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు, సబ్బండ వర్గాల సంక్షేమం కోసం సిఎం రేవంత్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్, శ్రావన్, నాయకులు ఎస్, శ్రీనివాస్‌రెడ్డి, మైపూస్, హన్మగల్ల అనంతయ్య, హర్షవర్ధన్‌రెడ్డి, కుర్వ శ్రీనివాస్, నాగేందర్, పీటర్ యాదప్ప తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు కొండంత అండ

మోత్కుపల్లి గ్రామ సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ

**కోట్‌పల్లి, జనవరి 1, ప్రభాతవార్త:** సిఎం రీలీఫ్ ఫండ్ పేదల ఆరోగ్యానికి సిఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని గ్రామ సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ అన్నారు. గురువారంనాడు వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజురైన చెక్కును తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన నాళ్ళపూరం సంధ్య తండ్రి నాళ్ళపూరం సంగయ్యకు మంజురైన రూ10,500, రూపాయాల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి సిఎం సహాయనిధి ఎంతో మందికి భరోసా ఇస్తుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు అమీర్‌పటేల్, ఖాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు హైమాద్, బాల్‌రాజ్, భూపతిరెడ్డి, సూడె రంగారెడ్డి, లక్ష్మణ్, గ్రామస్థులు రాములుగౌడ్, ముకుంద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మోత్కుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిఎం రీలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కును లబ్ధిదారికి అందజేస్తున్న గ్రామ సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి,


ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

## ఎమ్మెల్యే వీర్లపల్లికి శుభాకాంక్షల వెల్లువ

**షాద్‌నగర్, జనవరి 1, ప్రభాతవార్త :** శంకరా.. నువ్వు ఇలాగే నవ్వుతూ ఉండాలి.. మీ అంకితభావంతో నియోజకవర్గంలో ప్రగతి వెలుగులు నిండాలి.. అసెంబ్లీ అందంగా ముస్తాబవ్వాలి.. నీ పేరు చిరస్థాయిగా నిలుచుకోవాలి.. అంటూ సీనియర్ జర్నలిస్టు కేపీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాధిక్, ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజా సేన అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి ఆకాంక్షించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం వారు ఎమ్మెల్యే విల్లపల్లి శంకర్ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనతి కాలంలోనే ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చారని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ షాద్ నగర్ ను షాన్‌దార్ గా ముందుకు తీసుకు వెళ్లడం ఆయనకే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ ఈ నూతన సంవత్సరం నియోజకవర్గంలో అందరికీ ఆనందాలను పంచాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రానున్న కొత్త ఏడాదిలో నియోజకవర్గం ప్రగతి దిశగా మరింత వేగంగా అడుగులు వేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొనడం విశేషం.



వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్న సర్పంచ్ ధనలక్ష్మీ రామకృష్ణ ముదిరాజ్

## కోనాయిపల్లిలో నూతనంగా వీధి దీపాల ఏర్పాటు

హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**కేశంపేట, జనవరి 1, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలో వీధి దీపాలు లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను గుర్తించిన నూతన సర్పంచ్ ధనలక్ష్మి మ్మ రామకృష్ణ ముదిరాజ్ గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు అవసరమైన వీధులలో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయడం ద్వారా రాత్రి వేళల్లో గ్రామమంతా వెలుతురు పెరిగి, గ్రామ ప్రజలకు సురక్షితంగా, మరింత సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చిన్న వయసులో గ్రామ సర్పంచ్ గా ఎన్నికై గ్రామ అభివృద్ధే లక్ష్యంగా గ్రామానికి చేస్తున్న సేవలకు గ్రామస్తులు సర్పంచ్ ధనలక్ష్మి మ్మ రామకృష్ణ ముదిరాజ్ లను అభినందించారు. నూతన సంవత్సరం వేళ గ్రామ అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం గ్రామానికి ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు చుక్క అంజయ్య, నర్సిరెడ్డి, డిల్లీ నర్సింహ, గుండెమోని రాములు, గుండెమోని కృష్ణ, బయ్య కృష్ణ, రంగు శ్రీకాంత్, సంతోష్ రెడ్డి, గోపు రాము, బర్కం రమేష్, రాజశేఖర్, రంగు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా క్యాలెండర్ ఆవిష్కరణ

**వికారాబాద్, జనవరి 01, ప్రభాతవార్త :** ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ట్రస్మా 2026 సంవత్సరం క్యాలెండర్‌ను గురువారం పట్టణంలోని శ్రీ వివేకవాణి విద్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్మా స్టేట్ కోర్ కమిటీ మెంబర్ ఎం.నాగయ్య మాట్లాడుతూ, ప్రతి కొత్త సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. 2026 సంవత్సరంలో ప్రైవేట్ స్కూల్ కు అంతా మంచి జరగాలని, యాజమాన్యాలు ఆర్థికంగా బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు అన్ని ఒకే తాటిపై ఉంటే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు సయ్యద్ మద్దూర్ పాషా, ట్రెజరరీ సుధీర్ తో పాటు వికారాబాద్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సభ్యులు, కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.


స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రి ప్రభాకర్‌లను సన్మానిస్తున్న మహేశ్‌గౌడ్

## శాసనసభాపతి, మంత్రులకు మహేశ్‌గౌడ్ సన్మానం

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌లను గురువారం మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా మహేశ్‌గౌడ్ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను, మంత్రి పొన్నం ప్రభాకర్‌లను వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మహేశ్‌గౌడ్ వెంట ఘణాపూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, కొమురవెల్లి ఆలయ ఉత్సక కమిటీ సభ్యులు మెరుగు నరేశ్‌గౌడ్‌లు ఉన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

**-- కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని**

**తాండూరు, జనవరి 1, ప్రభాతవార్త :** రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు మార్కెట్ కమిటీ ఆద్వర్యంలో నాఫెడ్, సెర్ప్ సంస్థ సహాకారంతో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి హజరై మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, అధికారులు, నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న తహాశీల్దార్

## టిఎస్‌యూటిఎఫ్ క్యాలెండర్ అవిష్కరణ

**కొడంగల్, జనవరి 1, ప్రభాతవార్త :** పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయంలో టిఎస్‌యూటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. గురువారం స్దానిక తహాశీల్దార్ రాంబాబు, అనిత, శ్రీనివాస్, టిఎస్‌యూటిఎఫ్ కొడంగల్ మండల అధ్యక్షులు నర్సింగ్, జిల్లా కార్య వర్గ సభ్యులు అశోక్‌కుమార్, వెంకటప్ప, కోషాధికారి శ్రీనివాస్, జిల్లా అడిట్ కమిటీ కన్వీనర్ ఎఫ్. నర్సిములు తదితరులు నూతన సంవత్సరం క్యాలెండర్‌ను అవిష్క రించారు. ఈ సందర్బంగా తహాశీల్దార్ రాంబాబు మాట్లాడుతూ మండలంలో 10వ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అభిప్రాయపడ్డారు.

## రేషన్ షాపును మంజూరు పట్ల హర్షం

**కీసర, జనవరి1, ప్రభాతవార్త:** అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూంలో కలెక్టర్ మనూ చౌదరి ఆదేశానుసారం రేషన్ షాపును ఆడగగానే మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత ముదిరాజు అన్నారు. గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ఆమే ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికి సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచనతో డబుల్ బెడ్‌రూంలో ఉన్న నివసిస్తున్న లబ్దిదారులకు ఈ అవకాశం కల్పించారన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలోనే రేషన్ డీలర్‌ని నియమిస్తామని తెలిపారు. అప్పటివరకు అహ్మద్‌గూడ డీలర్ బిందు ఆధ్వర్యంలో రేషన్ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జికె డీలర్ చంద్రకళ, అహ్మద్‌గూడ బిహెచ్‌కె అధ్యక్షులు విజయ్ కుమార్, కార్యదర్శి షేక్, ఉపాధ్యక్షులు పరశురాం, నాయకులు రమణ, ఆరీఫ్, నాగరాజు, సయ్యద్ పాష, శ్రావణి, ఉష, నాగమణి, లత, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపును ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు



## శామీర్‌పేట మండల తహాసీల్దార్ సుచరితకు సన్మానం

**..మండల బిఆర్‌ఎస్ నాయకులు**

**శామీర్‌పేట, జనవరి 1, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల నూతన తహాసీల్దార్ సుచరితను మండల బిఆర్‌ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. శామీర్‌పేట మండల తహాసీల్దార్‌గా సుచరిత బాధ్యతలు స్వీకరించిన సందర్బంగ ఆయన కలిసి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



శామీర్‌పేట మండల నూతన తహాసీల్దార్ సుచరితను కలిసి సన్మానించి అభినందించిన మండల బిఆర్‌ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి దృశ్యం

## ఘట్‌కేసర్ సర్కిల్‌లో ....
## నలుగురు ఎఎంసిల నియామకం

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి ఉప్పల్ జోనల్ పరిధి ఘట్‌కేసర్-6 సర్కిల్ పరిధి రెవెన్యూ విభాగంలో నలుగురు సహాయ మున్సిపల్ కమిషనర్లను నియమిస్తూ జిహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వి. కర్నణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఏఎంసీలుగా బి. సురేశ్‌రెడ్డి, బి. నాగేశ్వరరావు, డి. వేణుగోపాల్‌రెడ్డి, పి. శశికుమార్‌లను పన్నుల వసూలు కోసం రెవెన్యూ అధికారులుగా బాధ్యతలు అప్పగిస్తూ ఏఎంసీలుగా నియమించారు. పట్టణ ప్రణాళిక విభాగంలో ఘట్‌కేసర్-6 సర్కిల్ టిపిఓగా రాజీవ్‌రెడ్డి, టిపిఎస్‌గా బి. శ్రీదేవిని నియమించిన విషయం తెలిసిందే.

# హరినామస్మరణతో మారుమ్రోగిన చీర్యాల ఆలయం



చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి



స్వామి వారి దర్శనానికి క్యూలైన్‌లలో బారులు తీరిన భక్తులు

**కీసర, జనవరి1, ప్రభాతవార్త:**
నూతన సంవత్సరం సందర్బంగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి ఆలయ ప్రాంగణం హరినామస్మరణతో గురువారం మారుమ్రోగింది. స్వామి వారికి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆద్వర్యంలో నవకలశ అభిషేకం, లక్ష తులసి పుష్పార్చన జరిగింది. ఉదయం నుండే స్వామి వారిని దర్శించుకోవడానికి నగరం నలుమూలల నుండి భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిళ్లు, ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ మల్లారపు శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ ఉపనేతగా ఎన్నికవ్వడం హర్షణీయం

**చేవెళ్ల, జనవరి 1, ప్రభాతవార్త :** భారత్ రాష్ట్ర సమితి శాసనసభ ఉపనేతగా మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఎన్నికల హర్షనీయమని బారాస చేవెళ్ల నియోజకవర్గం అన్నారు. ఈ సందర్బంగా సబితఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి గూడ భారాస నాయకులు పడమటి వెంకటేష్, కవ్వగుడెం శ్రీనివాస్, మాల్గారి మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అన్వేశ్ రెడ్డి, పులగుర్ల శ్రీనివాస్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్‌తో నందివనపర్తి నూతన సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్

## గవర్నర్‌ను కలిసిన నందవనపర్తి సర్పంచ్

**యాచారం, జనవరి 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా నందివనపర్తి నూతన సర్పంచి విజయ్ కుమార్ కలిశారు. గురువారం హైదరాబాద్ నగరంలోని రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవవర్మను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామపంచాయతీ సమస్యల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన గురించి పేర్కొన్నారు. గవర్నర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర గవర్నర్‌ను కలవడం నాకెంతో సంతోషం ఉందని విజయకుమార్ సంతోషం వ్యక్తం చేశారు.



సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

## ఈటలలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ నేతలు

**మేడ్చల్, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి శుభాలు కలుగాలని, ముఖ్యంగా బీజేపీ పార్టీ అన్ని ఎన్నికల్లో విషయం సాధించి పార్టీ తన సత్తాను మరింత విజయవంతంగా చాటాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అకాక్షించారు. మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజా హరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మున్సిపల్ పార్టీ నాయకులు కలిసి వెళ్లి ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు ఇప్పటి నుండే సమాయత్తం కావాలని సూచించారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జీహెచ్‌ఎంపీ పరిధి నాయకులు క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి శ్రీకాంత్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌దాస్, నాయకులు సత్యనారాయణరెడ్డి, వెంకటేష్, హేమలతారెడ్డి, బాబు రాజ్, టైలర్ రాజ్, ఈశ్వర్, పుష్పారెడ్డి, మహేష్, అర్జున్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ ఈటల రాజేందర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ బీజేపీ నాయకులు

# అయ్యవారిపల్లికి బస్సు సౌకర్యం

**షాద్‌నగర్, జనవరి 01, ప్రభాతవార్త :** అయ్యవారిపల్లి గ్రామానికి గత కొంతకాలంగా బస్సు సర్వీసు నడకపోవడం పట్ల గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల్లో గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్న సర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి ఈ సమస్య పట్ల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో చర్చించారు. గ్రామస్తులకు రాకపోకల కోసం ఆటోలను ఆశ్రయించాల్సి ఉంటుందని అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అదే విధంగా బ్రిడ్జి వంతెన కారణంగా బస్సు సర్వీసు సౌకర్యం నడవడం లేదని ఈ నేపథ్యంలో బ్రిడ్జి వద్ద 50వేల రూపాయలు సొంత ఖర్చులతో రోడ్డును పునరుద్ధరించడం జరిగిందని బస్సు సౌకర్యం తిరిగి పున ప్రారంభించాలని కోరగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి డిపో మేనేజర్ ఉషాతో మాట్లాడారు. అనంతరం డిపో సిబ్బంది రూట్ సర్వే నిర్వహించి బస్సు సౌకర్యం జనవరి 1న పునరుద్ధరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ రెడ్డి ఆర్టీసీ బస్సులో తన మిత్రబృందంతో కలిసి ప్రయాణించారు. ఆర్టీసీ బస్సు టికెట్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు మన రూట్ లో పూర్తిస్థాయిలో సంపూర్ణంగా నడవాలంటే ప్రజలు బస్సును ఆశ్రయించాలని ప్రైవేట్ ఆటోలను ఆశ్రయించవద్దని సూచించారు. ఈ రూట్లో నష్టాలు వాటిల్లితే బస్సు సౌకర్యం ఉండదని సమస్య మళ్ళీ మొదటి వస్తుందని ప్రజలు తప్పకుండా బస్సు సౌకర్యాన్ని వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ బస్సు తోనే ప్రజలకు మంచి సౌకర్యం ఉంటుందని నాణ్యమైన సేవలు అందు తాయని పేర్కొన్నారు. అడిగిన వెంటనే డిపో మేనేజర్ ఉషా స్పందించి తమకు సౌకర్యాన్ని కల్పించి నందుకు వారికి గ్రామస్తుల తరఫున ఆర్టీసీ సిబ్బందికి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్క రించి వారికి అండగా నిలబడతానని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

ఆర్టిసి బస్సు సేవలు ప్రారంభిస్తున్న దృశ్యం






ఘట్‌కేసర్ శివారెడ్డిగూడ ప్రసన్నవీరాంజనేయస్వామి ఆలయంలో భక్తుల పూజలు

# దేవాలయాలు కిటకిట

**..భక్తుల పూజలు**

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొత్త ఏడాదిలో తమకు అంతా మంచే జరగాలని భగవంతున్ని వేడుకున్నారు. ఉదయం నుంచే పెద్దసంఖ్యలో ప్రజలు దేవాలయాలకు వెళ్లి దైవ దర్శనాలు చేసుకున్నారు. అర్ధరాత్రి 2025కి వీడ్కోలు చెప్పి 2026 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు వాకిళ్లలో వివిధ రంగులతో నూతన సంవత్సర ముగ్గులు వేశారు. గురువారం కొత్త ఏడాది మొదటిరోజు మాజీప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు సోషల్ మీడియా ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ప్రజలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. ఘట్‌కేసర్‌లోని శృంగేరిపీఠం హరిహరభవాని క్షేత్రం, శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయ-మల్లికార్జునస్వామి, లింగాలకుంట శ్రీనాగలింగేశ్వరస్వామి, ఘట్టుమైసమ్మ అమ్మవారు, గీతామందిర్‌లో వెంకటేశ్వరస్వామి, వేమనానగర్‌లోని శ్రీవిజయవెంకటేశ్వరస్వామి దేవాలయం, ఎన్‌ఎఫ్‌సీనగర్ శ్రీవిశ్వేశ్వరగిరిక్షేత్రం, శ్రీకళ్యాణ కామేశ్వరీ కోదండరామస్వామి, ఎదులాబాద్‌లో గోదాసమేతరంగమన్నార్‌నాయకస్వామి, శ్రీవేణు గోపాలస్వామి, భ్రమరాంబికామల్లిఖార్జునస్వామి, శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ కమిటీల సభ్యులు, అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న తహసిల్దార్

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు
## జిల్లా తహసిల్దార్ల సంఘం అధ్యక్షుడు

**పెద్దేముల్, జనవరి 1, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు జిల్లా తహసిల్దార్ల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ప్రసాద్ 2026 నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు, అధికారులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## మీ సేవలకు వందనం ..!

**ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌కి శుభాకాంక్షలు తెలిపిన జెటావత్ లక్ష్మణ్ నాయక్**

**నందిగామ, జనవరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సిడితండా వార్డు సభ్యుడు జటావత్ లక్ష్మణ్ నాయక్ నందిగామ మండల కేంద్రంలో ఇన్స్పెక్టర్ ప్రసాద్ గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తీపి జ్ఞాపకార్థం ఇన్స్పెక్టర్ ప్రసాద్ గిరిజనులతో కలిసిన ఉన్న ఫోటో మెమొంటోను అందజేశారు. లక్ష్మణ్ వెంట జటావత్ వెంకటేష్, జటావత్ లచ్చిరాం తదితరులున్నారు.



చెక్కును అందజేస్తున్న మాజీ జడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి

## మల్లన్న ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా

**మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి**

**చేవెళ్ల జనవరి 1, ప్రభాతవార్త :** మల్లన్న దేవాలయం అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని చేవెళ్ల మాజీ జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి వెల్లడించారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మల్లన్న ఆలయంకు తన వంతుగా ఐదు లక్షల రూపాయల చెక్కును విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా మాలతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే విశ్వమానవ కళ్యాణం జరుగుతుందన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. సమాజంలో నైతిక విలువలు సైతం పెంపొందుతాయన్నారు. అదేవిధంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ముందుంటానని వివరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆయనను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సున్నపు వసంతం, గుండాల రాములు మాజీ సర్పంచ్ వెంకటమ్మ విట్టలయ్య, నాయకులు జూకన్నగారి లక్ష్మారెడ్డి, బేగరి వెంకటేష్, మద్దెల మల్లేష్, గజ్జల నర్సింలు, దండు సత్యం కె. మల్ రెడ్డి, మధ్యల జంగయ్య, పొట్ట దయాకర్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డ్రాప్టు ఓటరు జాబితా రెడీ

**..అలియాబాద్ మున్సిపల్ 20వార్డుల డ్రాప్టు ఓటరు జాబితా నోటీస్ బోర్డుపై ఏర్పాటు**
**..మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్**

**శామీర్‌పేట, జనవరి 1, ప్రభాతవార్త:**
రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వాహణలో భాగంగ అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో 20వార్డులకు సంబంధించి డ్రాప్టు ఓటరు జాబితాను ప్రకటించినట్లు అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం ఈ డ్రాప్టు జాబితాను మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద, ఆర్డీఓ కీసర వద్ద, శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద నోటీసు బోర్డులపై 20వార్డుల ఓటర్ల డ్రాప్టు జాబితాను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ జాబితాపై మున్సిపల్ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఈ నెల 5వ తేదీన సోమవారం ఉదయం 11గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు చూసుకోవటానికి అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని 20వార్డుల డ్రాప్టు ఓటరు జాబితాను మున్సిపల్ కార్యాలయంలో నోటీస్ బోర్డుపై ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, ఆర్ఓ వేణుగోపాల్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, బిల్‌కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**..మూడుచింతలపల్లి మున్సిపాల్టీలో 24వార్డులకు డ్రాప్టు జాబితా వెల్లడి..**



అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద వార్డుల డ్రాప్టు ఓటరు జాబితా ప్రకటించిన కమిషనర్ చంద్రశేఖర్, పాల్గొన్న అధికారులు, సిబ్బంది దృశ్యం

అదే విధంగ మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోనూ 24వార్డుల డ్రాప్టు ఓటరు జాబితాను సిద్ధం చేసి సంబంధిత అధికారులు ప్రకటించారు.